# అతనికంటె ఘనులు

రైలుకు తగలించడానికై "సైడింగు" ప్లాట్ ఫారంమీద ఒక కంపార్టుమెంటు సిద్ధంచేసి వుంచబడింది. కడిగిన నీటిబొట్లు అక్కడక్కడ మూలల్లోను, కిటికీ చట్రాలమీద, తెల్లగా ముత్యాల్లా ఇంకా అలాగే నిలిచి వున్నాయి. ఇంతలో ముగ్గురు వ్యక్తులు పట్టాలు దాటుకొంటూ హడావిడిగా వచ్చి పెట్టెవద్ద ఆగారు. ఆముగ్గురిలోనూ, మొదటతను రామ్ నారాయణ్ శేఠు. అతని వెనకాలే ఇద్దరు పోర్టర్లు, బరువుమూటలు మోసుకొంటూ వస్తున్నారు. రెండు మూటలు, గోనెగుడ్డతో చుట్టబడి, మీద సన్నని ఇనుపబద్దీలతో కట్టుదిట్టంగా బిగించబడి వున్నాయి. రెండవది మొదటిదాని మీద కొంచెం తేలిగ్గా వున్నట్లగుపడుతోంది. రామ్ నారాయణ్ శేఠ్ గూడా తన దేహభారాన్ని మోసుకొంటూ, బరువుగా, హడావిడిగావచ్చి పెట్టెలో ఎక్కాడు. పోర్టర్లుకూడా పెట్టెలోనికెక్కి, మూటల్ని క్రిందదించారు. శేఠు ఒక బల్లమీద వ్రాలాడు. పోర్టర్లు పడినపాటుకి పట్టిన చెమట తుడుచుకొని, ఉస్సురస్సురంటూ, ఎక్కువకూలి రాబట్టడం కోసం, తాము తెచ్చిన వస్తువుల బరువు గురించి ఏవిధంగా ఉపోద్ఘాతం మొదలు పెట్టాలా అని ఆలోచిస్తూ, మరో ప్రక్క మూటల్ని బల్లక్రిందకు నెట్టడానికి తాపత్రయ పడుతున్నారు. శేఠు పొడుగ్గా, లావుగావున్నాడు. ముఖం ఎంతో ప్రసన్నంగావుంది. కూలీల యెడ ఎంతో దయగలవాడిలా ఎందుకయ్యాఅనవసరంగా శ్రమపడతారు. వాటిని బల్లక్రిందకు నెట్టడానికి-వాటి నావిధంగానే వదిలేయండి అన్నాడు.


సాధారణంగా స్థూలకాయులకు చెమట ఎక్కువ. కాని మన శేఠు విషయంలో మటుకు, ఈమాట నిజంగాతోచదు. బహుశా ఇతను 200 పౌన్ల బరువుంటాడు. కాని పోర్టర్లో, ఒక్కొక్కడు వాళ్లు తెచ్చిన బరువుతో సహా వందో, వంద యాభయ్యో పౌన్ల బరువుంటారు. అయినా శేఠుకన్న వాళ్లెక్కువగా చెమరుస్తున్నారు. శేఠు తన

## పద్మసోల సత్యనారాయణమూర్తి

చేతిసంచి తెరచి, అరటిపళ్ళ అత్తం బయటికి తీశాడు. అందులో రెండుపళ్లు నలిగిపోయి తినడానికిని వీలుగాలేవు. అనుకోకుండానే ఎంతో ఉదారత్వం చూపుతున్న వాడిలా "ఇదిగో వీటిని తీసుకోండి"అంటూ ఆ రెండుపళ్ళను పోర్టర్లకిచ్చాడు. కూలీలు ఎంతో ఆప్యాయంగా వాటినందుకుని తినేశారు.

"సరే! మీకు కూలి ఎంత ఇవ్వాలి?" అన్నాడు శేఠు. "అదేంటండి శేఠుగారు అలా అడుగుతారు తమకు తెలినిదేముంది. మేం మోసిన మూటల బరువు తమకు గుర్తేకుందండి. వాటిని ఎంతోదూరం నుంచి మోసుకొచ్చాం. రాత్రయినా ఈ రోజు ఎంతవేడిగా వుందో చూశారా? ఏదో పేదోళ్ళం పిల్లలు గలవాళ్ళం..." ఉంఛవృత్తిచే జీవించేవాడు యాచించే స్థాయిలో అన్నాడొక పోర్టరు. కాని శేఠ్ ఏమీ మెత్తబడినట్లు లేదు. "అదేమిటోయ్! రూపాయి లేమైనా చెట్లుకి కాస్తున్నాయా దులిపితే రాలడానికి? రోజులు చాలా గడ్డుగావున్నాయి. అందులో మాలాంటి వాళ్ళకు మరీను! మాకూపిల్లలున్నారు. మాభవిష్యత్తు మేమూ చూసుకోవాలి. తొందరగా తేల్చండి ఎంతకావాలో!" ఎంతో నెమ్మదిగా, ఏదో కథలో పాత్రాభినయనం చేస్తున్నవాడిలా అన్నాడతను.

కూలీలు ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు. చివరికి, ఒకడు "శేఠ్ సాబ్! న్యాయంగా అడుగుతున్నాను. మూడు రూపాయలిప్పించండి-చాలు" అన్నాడు. ఉలికిపడినట్లుగా, కోపంతో వంచిన తల ఎత్తాడు. కాని మరుక్షణంలోనే కోపాన్ని కనబడనీయకుండా మామూలు స్థాయిలోనే నెమ్మదిగా "మూడు రూపాయలే? కలకత్తాలో ఒక్కొక్క పోర్టరు ఒక మణుగు బరువు మోస్తాడు. కూలి ఎంతో తెలుసా? ఒకసారి తేవడానికి పావలా. ఈ రెండుమూటలూ కలిపి మహా వుంటే ముప్ఫయి శేర్లకన్న బరువుండదు. ఈ మాత్రందానికి మూడు రూపాయలు కావాలా? రూపాయిలు కాసేచెట్లు ఎక్కడైనా వుంటే నేను వెతుక్కోవలసిందే!" అంటూ ఒక్కసారిగా నవ్వాడు. "అందులో ఇది వేసవికాలం. ఆ చెట్టుకి రూపాయలుంటాయో వుండవోకూడా అనుమానం. ఊ...ఊ...త్వరగా ఏదో ఒకటి తేల్చి చెప్పండి ఎంత కావాలో..." కూలీలు మళ్లీ ఒకరి ముఖాలుఒకరు చూసుకున్నారు. "శేఠ్ సాబ్! తమరేదిస్తే అదే తీసుకొంటాం" అన్నాడొకడు ఎంతో వినయం ఉట్టిపడుతున్నట్లు. శేఠు నవ్వాడు. "వద్దు...వద్దు... అలా వద్దు... నేనంత కర్కోటకుణ్ణిగాదు. మీకుమాత్రం అన్యాయం ఎందుకు జరగాలి. ఇదిగో చూడండి.. ఒక్కొ మూటకి నాలుగణాల చొప్పున రెండు మూటలికీ ఎనిమిదణాలు! ఇప్పుడు సరిగ్గావుందా లెక్క." కూలీలు రిచ్చపడిపోయారు. "అదేంటి శేఠ్ సాబ్. ఎనిమిదణాలా? కష్టపడి ఇంత బరువు మోసినందుకి? మహారాజులు, మీరు చూద్దు

లల్లూరాం అండ్ కంపెనీ

(స్థాపితము 1928.)

ఎన్నో సంవత్సరాలుగా మన్నికకు, నాణ్యతకు, సరసమైన ధరలకు ప్రసిద్ధి కెందిన

* ఇనుప పెట్టెలు * ఉక్కు బీరువాలు * క్యాషు బాక్సులు

లల్లూరాం అండ్ కో,

వెలగలేటివారి వీధి, విజయవాడ - 1.

క్రొత్త షోరూమ్ మారుతి సినిమా కెదురుగా

మద్రాసు బ్రాంచి: 2/156, బ్రాడ్వే, మద్రాసు-1.

పోతే ఇంకెవరు చూస్తారు మమ్మల్ని— చెప్పండి...మీరు మా తల్లిదండ్రులంతటి వారు." ప్రాధేయపూర్వకంగా అన్నాడు పోర్టరు.

శేషు పర్సువిప్పి చూశాడు. అచ్ఛా భాయ్!...అయినా పేదసాదలమీద నాకెంతో చెప్పరాని అభిమానం మొట్ట మొదటినుంచీను...మీ విషయం నాకు తెలుసు...ఇదిగో ఒక్క రూపాయి..." పోర్టరా రూపాయిని తీసుకుని రెండవవాడి కిస్తూ, ఒకరిముఖాలొకరు చూసుకొన్నారు. ఏదో అనబోయి మరుక్షణంలోనే విరమించుకొన్నారు. పోర్టర్లు వెళ్ళిపోతూ ప్లాట్ ఫారంమీదనుంచే "జై రామ్‌జీకి! బాబూజీ!" అన్నారు. శేషు ఎంతో వినయంగా, తానేదో లక్షాధికారినన్న హుందాతో, మళ్ళీ తిరిగి "జై రాంజీకి!" అన్నాడు.

ప్రయాణీకులు, గుంపులు గుంపులుగా గొడవచేసుకొంటూ, ఒకర్నొకరు తోసుకొంటూ, కంపార్టుమెంటుమీద వచ్చిపడుతున్నారు. మెయిలు గంటన్నర ఆలస్యం. ఇంకా ఎంతో వ్యవధివుంది. కాని ఈ గొడవ ఎవ్వరూ పట్టించుకోక, ఎవరిపనిలో వాళ్ళు నిమగ్నులయ్యారు. శేషు ప్రశాంతంగా ఇదంతా తిలకిస్తున్నాడు. ఇంతలో ఒక సన్నటి వ్యక్తి ఖాకీషర్టు-పైజామాతో, పెట్టె ప్రక్కనే తారాడుతున్నాడు. శేషు తన చేతిసంచీని జాగ్రత్తగా ప్రక్కకి పెట్టుకున్నాడు. ఉన్నట్లుండి ఆ ఖాకీ చొక్కాలోవున్న నూతనవ్యక్తి ఏడవడం ప్రారంభించాడు. అలా ఏడుస్తూనే మధ్యలో ఆగుతూ, ఒక్కొక్కసారి శేషుకేసి చూసి, తిరిగి వెక్కివెక్కి ఏడ్వసాగాడు. కొంతసేపటికి ఏడుపు తగ్గించి "ఇదంతా నా ఖర్మ కాకపోతే మరేమిటి? విధిని దాటడం ఎవరితరం? చివరికి నాఖర్మే నాకు శత్రువయింది" అని వాపోసాగాడు. శేషు ఏమీ మాట్లాడలేదు. ఖాకీచొక్కా అతను తిరిగి ప్రారంభించాడు. "నా కూతురు ఉన్నట్లుండి ఎవడితోనో లేచిపోయింది. వాళ్ళు ఇంత వరకూ వచ్చారని తెలిసింది. తీరా ఇక్కడ విచారిస్తే, వాళ్ళు వార్ధా వెళ్ళారని తెలిసింది. కాని ... నావద్ద ఒక్కరూపాయే వుంది." అంటూ జేబులోంచి ఒకరూపాయి కాగితం తీశాడు, "ఎంత దురదృష్టవంతుణ్ణి కాకపోతే నా ఖర్మ ఇలా కాలుతుంది. ఇక్కణ్ణుంచి వార్ధా వెళ్ళాలంటే రూపాయిపదణాలు కావాలి. కాని నావద్ద ఒక్కరూపాయి మాత్రమే వుంది... అంటూ జేబులోంచి ఒక రూపాయికాగితం ఇవతలికి తీశాడు. ఇక్కణ్ణుంచి వార్ధా వెళ్ళాలంటే రూపాయి పదణాలుకావాలి. కాని నావద్ద ఒక్క రూపాయిమాత్రమే వుంది. ఇంతవరకూ జీవితంలో దేహీ అని ఒకరిముందు చెయ్యిచాపి ఎరుగను...ఇటువైన అలాచేసి ఆత్మవంచన చేసుకోలేను..." అంటూ మళ్ళీ తిరిగి ఏడ్వడం మొదలెట్టాడు.

శేషు మళ్ళీ చేతిసంచీ తెరచి, ఒక అరటిపండు ఇవతలికి తీశాడు. అందులో నలిగి పాడైపోయిన వేవీ మిగల్లేదు కనుక, ఆ ఖాకీ షర్టతనికి ఏమీ ఇవ్వలేదు. అరటిపండువలిచి తిని, తొక్కని కిటికీగుండా అవతల పారేశాడు. ఖాకీషర్టతను అలా ఏడుస్తూనే వణికిపోతున్నాడు. "జీవితం చాలా కష్టభూయిష్ఠమైంది—నా విషయంలోకూడా అంతేను. నా కూతురిపెండ్లి అంతా సిద్ధమయి, చివరిక్షణంలో పుసిగిపోయింది-కారణం, కట్నం అంతా రొఖ్ఖరూపంలో ఒక్కసారే కావాలన్నారు. ఇలాంటి విడ్డూరం ఎవరైనా విన్నారా?" అంటూ దీర్ఘంగా నిట్టూర్చాడు శేషు. "అయినావుండు, నేనేదైనా సహాయం చెయ్యగలనేమో!" ఖాకీ షర్టతని ముఖంలో ఆశారేఖలు గోచరించాయి. టిక్కెట్టు కలెక్టరు పట్టాలు దాటుకొంటూ సైడింగుప్రక్కనే వున్న ప్లాట్ ఫారం ఎక్కాడు, కూడావస్తున్న కొంతమందితో ఏవో మాట్లాడుతూనే. శేషు తలుపును దగ్గరగావెట్టి ప్రక్కకిఒదిగి కూర్చున్నాడు. టిక్కెట్టు కలెక్టరు, కూడావస్తున్న వాళ్ళని తోసుకొని, కంపార్టుమెంటులో కెక్కాడు. రాగానే క్రిందవున్న మూటల మీద దృష్టి సారించాడు. కాని ఏమీ మాట్లాడలేదు. శేషు ఖాకీషర్టతనిని చూపించి "రోజులుచాలాగడ్డుగావున్నాయి. అందులో పేదవాళ్ళకి మరీను. ఇదిగో! ఇతన్ని చూడండి—పాపం, కూతురు ఎవడో నీచుడితో లేచిపోయిందట. తీరా వాళ్ళని వెదుక్కుంటూ ఇక్కడికి వచ్చేసరికి, వాళ్ళిద్దరూ వార్ధా వెళ్ళిపోయినట్లు తెలిసింది. కాని ఇతనివద్ద ఒక్క రూపాయిమాత్రమే వుంది. వార్ధాకి ఇక్కణ్ణుంచి రూపాయి పదణాలు టిక్కెట్టు!" టిక్కెట్టు కలెక్టరు నిశ్శబ్దంగా ఊరుకున్నాడు. "నాలాగే మీరెంతో ఉదారహృదయులని, మీ ముఖంచూస్తేనే తెలుస్తోంది...ఏమంటారు టిక్కెట్టు కలెక్టరు సాబ్? మీరు ఈ పేదవానికి ఏదోవిధంగా సాయం చేయగలరని నేననుకుంటున్నాను. అతనివద్దఉన్న ఒక్కరూపాయి మీకిస్తే, బహుశా మీరు అతన్ని వార్ధా వరకూ వెళ్ళేటట్లు చూడగలరని నేను తలుస్తున్నాను." టిక్కెట్టు కలెక్టరు సన్నగా నవ్వాడు. మరుక్షణంలోనే చేతినిచాపాడు. ఖాకీషర్టతను సందేహించకుండా యిచ్చిన రూపాయిని చేతిలో పట్టుకొని "నా కూడా రా" అంటూ పెట్టె దిగాడు. మూడవ తరగతి పెట్టెలను దాటుకొంటూ పోతున్నాడు. అతనికూడా ఖాకీషర్టతను వెంబడిస్తున్నాడు. వాళ్ళిద్దరూ దృష్టిపథంలోంచి తప్పిపోగానే శేషు గలగలా నవ్వుకొన్నాడు తనపాచిక పారినందుకు! తరువాత ఆవలించి చిటికలు వేస్తూ నెమ్మదిగా పక్కమీద వ్రాలేడు. వెంటనే చిన్న కునుకుపట్టింది.

మెయిలుకి సిగ్నలిచ్చారు. సైడింగుప్రక్క వున్న ప్లాట్ ఫారంమీద మళ్లీ జనం రద్దీ ఎక్కువయింది. ఇంతలో లైటింజనువచ్చి పెట్టెను తగిలించుకొని పోతూంది. పాయింట్లమీదుగా చక్రాలు మారుతున్నప్పుడు చేసిన చప్పుడుకి, కుదుపుకి, శేషు లేచికూర్చొని, కిటికీగుండా చూడసాగాడు. పెట్టెలువచ్చి అసలుబండికి తగులుకొన్నాయి. పళ్లమ్మే అతనికోసం, కిటికీమీద ఆనుకొని చూస్తున్నాడు. ఇంక రైలు కదలడానికి మూడు నిముషాలు వ్యవధి వుండిఉంటుంది.

తెల్లవెంట్రుకలుండవు
(GOVT REGD).
రంగులనుచూచి మోసపోవద్దు, అది తాత్కాలికము. మా సువాసన "మన్‌మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతితో తయారైనది. 60 సం॥ల వయస్సువరకు వెంట్రుకలను నల్లగా వుంచును. ఇదిగాక మెదడుకు చల్లదనము నిచ్చును, ఉన్మాదము, తలనొప్పి వగైరా జబ్బుల రానీయదు. జ్ఞాపకశక్తిని కంటిచూపును వృద్ధిచేయును. కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు. 5-0-0. 3 సీసాలు రు. 12-0-0. సగము నెరసివుంటే ఒక సీసా రు. 6-0-0. 3 సీసాలు రు. 15/- పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు. 7/- లు 3 సీసాలు రు. 18/- లు పని చేయలేదని ఋజువుపర్చిన పూర్తి సొమ్ము వాపసు చేయబడును. కోరినవారికి పూచీ.
GENERAL LABORATORIES,
(P. W) P.O. Rajdhanwar (H. Bhag.).

అధైర్యపడవద్దు
శాస్త్రీయమైన, నిజమైన SEX— ADVICE పొందవచ్చును. మీకు ఉండుకొన్న లక్షణములు వ్రాయుచూ, యింకా వివరాలకు కవరు పంపేది.
డాక్టరు రత్నంసన్స్, (Estd 1904)
మలకపేట బిల్డింగ్సు, హైద్రాబాద్ - 2.
(దక్కన్)

స్కినెడెక్స్
గజ్జి, దురదలు, పుండ్లు మొ॥
చర్మవ్యాధులకు దివ్యాంజనము
శ్రీవత్స కెమికల్స్ & డ్రగ్స్
లిమిటెడ్, మద్రాసు-30.

# ★ అతనికంటె ఘనులు ★

ఒక టిక్కెట్టు కలెక్టరు-(ఇంత క్రితం వచ్చినతను కాదు) పెట్టె తెరచి తలుపు తోసుకొని లోపలికి వచ్చాడు. "టిక్కెట్ ప్లీజ్!" అన్నాడు. ఇదివరకే ఒకసారి చెక్ చేయబడిన టిక్కెట్టును తీసి, శేషు చూపించాడు. టిక్కెట్టు కలెక్టరు తిరిగి వెళ్లిపోతుండగా, క్రింద వున్న రెండు మూటలు అతని కంటబడ్డాయి.

"ఈ మూట లెవరివి?" అన్నాడు.

"నావేనండి" అన్నాడు శేషు తాపీగా.

"ఏమున్నాయి అందులో శేఠ్ సాబ్!"

"అబ్బే...కొద్దిగా బట్టలు వుంటేను... కూడా తీసుకుపోతున్నాను" అన్నాడు కొంచెం తడబడుతూ.

టిక్కెట్టు కలెక్టరు ఒకమూట చివర పట్టుకొని లేవనెత్తి దభేలున క్రింద పడేశాడు. "ఇవి అథమం ఒక్కొక్కటి ఒక్క మణుగు బరువుంటాయి. అంటే మీ టిక్కెట్టుమీద తీసుకువెళ్లగలిగే లగేజికన్న ఎక్కువ వుంది. మీరు దీనికి ఎక్కువ ఛార్జి చెల్లించవలసి వుంటుందేమో?" శేషుకి పట్టరాని కోపం వచ్చింది. ఎన్నో భావాలు లోపల్లోపలే సుళ్లు తిరగ నారంభించాయి. "ఇది వట్టి అబద్ధం. ఇవి బేళ్ళు కావు-వట్టి గుడ్డల మూటలు! ఎంతో తేలిగ్గావున్నాయి. వట్టి తేలిక ... ఎక్కువఛార్జి చెల్లించనవసరం లేదు. అలా అంటూనే ఒక చెయ్యి చొక్కా జేబులోనికి పోయి పర్సుతో ఇవతలికి వచ్చింది. అందులోంచి ఏగురూపాయిల కాగితం ఇవలికి తీశాడు. టిక్కెట్టు కలెక్టరు దానిని చూసి కూడా, చూడనట్లే వేరొకవైపుకు చూస్తూ "అథమం రెండు మణుగులు ఎక్కువ. దానిమీద తిరిగి పెనాల్టీ...రెండు మణుగులకు, కలకత్తా వరకు మొత్తం ఛార్జి 35 రు||లు...కాదు 38 రు||లు...అవును సరిగా 38 రు||లు అవుతుంది అన్నాడు. శేషుకి అనుకున్నదాని కన్న ఎక్కువ కోపం వచ్చింది. 38 రూపాయిలే?...ఈ మూటలోని గుడ్డలు అంత ఖరీదు లేవే?" "మేము బట్టల ఖరీదునిబట్టి ఛార్జి చెయ్యం. వాటిబరువుమీద మాత్రమే! మొత్తం 38 రు||లు అవుతుంది." అన్నాడు టిక్కెట్టు కలెక్టరు. పర్సులోంచి తిరిగి ఇంకో రెండు అయిదు రు||ల కాగితాలు ఇవతలికి తీశాడు. వాటిని వ్రేళ్లతో పట్టుకొని విదిలిస్తూ టిక్కెట్టుకలెక్టరువైపు చూశాడు. ఆ నోటు పంకా చిరుగాలిలో రెపరెప కొట్టుకొంటున్నాయి. "టిక్కెట్టు కలెక్టరు సాబ్! తమరు అలాగంటే ఎలాగు? ఏదో విధంగా సర్దుకుపోవాలిగాని...ఏమంటారు" గార్డు ఈలని పెదాలవద్ద పెట్టుకోవడం, టిక్కెట్టు కలెక్టరు కిటికీగుండా చూశాడు. "నేను చెప్పిన ఛార్జీకి మీరు అంగీకరించక పోతే, బండి దిగివెళ్ళి ఈ మూటలు మీరు తూకం వేయించవలసి వస్తుంది. ఏదో పదిహేను రు||లు లంచంగా యిచ్చి నన్ను నలుగురిలోనూ మభ్యపెట్ట ప్రయత్నించకండి!" అన్నాడు. గార్డు ఈల ఊదాడు. టిక్కెట్టు కలెక్టరు మాటల్ని అవతల పారేయడానికి ఒకదానిని లేవనెత్తాడు. ఇంకో రెండు అయిదు రు||ల నోట్లు ఇవతలికి తీసి మొత్తం టిక్కెట్టు కలెక్టరువైపు పడేస్తూ "ఇప్పుడు నేను బండి దిగి వెళ్ళలేను. గార్డు సిగ్నలు యిచ్చేశాడు. నేను రేపు ఉదయానికి కలకత్తా చేరితీరాలి. కొంచెం దయచూపండి టిక్కెట్టుకలెక్టరు సాబ్" అన్నాడు. టిక్కెట్టు కలెక్టరు నెమ్మదిగా చెయ్యిజాపి డబ్బును తీసుకొని జేబులో కుక్కుకొన్నాడు. "సరే! మీరు అంతలా చెబుతుంటే నేనెలా కాదనగలను." అంటూ నవ్వుకొంటూ కదులుతున్న బండిలోంచి దిగిపోయాడు.

శేషు ఒక్కసారి పట్టిన చెమటను తుడుచుకొన్నాడు తువ్వాలూ, రుమాలు గాని పైగుడ్డతో. హతాసుడై కోపంతో "అంతా పత్తి లుచ్చాలు...ఈ ప్రపంచంలో ఎక్కడా నీతి లేదు." అనుకొన్నాడు కిటికీని ఆనుకొని అవతలికి చూస్తూ. బండి నెమ్మదిగా కదులుతుంటే, ప్లాట్‌ఫారంమీద జనంచేసే... గోల నెమ్మదిగా చెవులను దూసుకొంటూ పోతోంది. తన మూటలు మోసిన పోర్టర్లు, ఖాకీషర్టతను – టిక్కెట్టు కలెక్టర్లు–అంతా కలిసి ప్లాట్‌ఫారం చివర ఏదో మాట్లాడుకొంటూ విరగబడి నవ్వుకొంటూండడం అకస్మాత్తుగా శేషు కంటబడింది. వళ్ళంతా తేళ్ళు, జెర్రెలు ప్రాకినట్లయింది. వెంటనే కిటికీ మూసేసి పడుకొంటూ "నాకే టోపీ వేశారే పిల్లు! ప్రపంచం పత్తి మోసం...నీతి న్యాయం ఆరోజు కారోజు క్షీణించి పోతున్నాయి...అందుకనే కలియుగం అన్నారు" లోలోపలే గొణుక్కోసాగాడు. ఇంతలో "కలికాలపు పరమరహస్యం రామబ్రహ్మం గంజాయికి తెలియని సత్యంశివబ్రహ్మం..." అంటూ ఒక బిచ్చగాడు తత్వం పాడుకొంటూ ప్రక్క పెట్టెలోంచి ఈ పెట్టెలోకి వచ్చాడు. ★


మెక్లీన్సు యింతకు

ముందుకంటె పళ్లను తెల్లగా శుభ్రపరుచును!

